* కర్కాటకం: మీ పనులు సులభంగా నెరవేరుతాయి. వ్యవసాయపుపనులు క్రమంగా నిర్వర్తింపబడనున్నారు. వ్యాపారంలో మాతవ ప్రయోగాలు చేయాలనే మీ సంకల్పం నెరవేరుతుంది.

* సింహం : దూర బంధువుల మండి నర్తనమాపం అందుతుంది. మాతవ విషయాలు తెలిసికొనటం జరిగే మార్గమున్నది. నీదో ఒక వ్యవహారం ఈ దినమే మధ్యవర్తిత్వం ద్వారా నెరవేరే అవకాశమున్నది.

* కన్య : ఉద్యోగంలో మేలు చేకూరగల దినం. రాజకీయంగా మేలు జరగటం క్రీడాపరిలో అవకాశం లభించడం. మాతవ విషయాలు తెలిసికోవటం. కొత్త ఉద్యోగాలకు ప్రయత్నాలు జరపటం గమనింపగలరు.

* తుల : వ్యాపారంలో ప్రగతి సాధించగలరు. బంధువర్గీయులతో. శుభకార్య వ్యవహారాలు గూర్చి ముచ్చటించగలరు. పోయిన వస్తువుల భోగట్టా తెలియనున్నది.

* వృశ్చికం: ఆవసరాలకు తగినంత డబ్బు అందుతుంది. తోటల మూలాన గృహముల వలన ఆదాయం లభించే మార్గమున్నది. ఇతరుల చేతిలో చిక్కుకున్న ధనం క్రమంగా ప్రాప్తించే మార్గమున్నది.

* ధనుస్సు : వ్యాపారంలో లోపంలేదు. క్రయవిక్రయాలలోలాభంచే మార్గమున్నది. నూతన వ్యవహారాలలో మీకు జోక్యం ఉంటుంది. అధిక విద్యకు ప్రాకులాడే వారికి విజయ సూచన గలదు.

* మకరం : చిత్రకళారంగంలో అనుభవం గడించిన వారికి అవకాశాలుంటాయి. మాతవంగా విదేశీయుల నిర్మాణ ప్రయత్నాలు చేసే వారికి పదవకాశాలుంటాయి.

* కుంభం : ప్రతి వ్యవహారంలో మీకు అనుకూలత గల దినం. ముఖ్యంగా రాజకీయవాదులకు నూతనావకాశములుండగలవు. కోర్టు వ్యవహారాలుంటే పరిష్కరింపబడుటకు అనుకూల దినం.

* మీనం : అన్ని రకాల వృద్ధికి పొగల దినం. వ్యాపార లాభం. వ్యవహారంలో అనుకూలం. కళాసాహిత్య రంగంలో లబ్ధి. రచనా విధానంలో నూతనావకాశాలు. సుఖ శాంతులకు. అవకాశం. బంధువులతో శుభకార్య విషయంగా సంభాషణల జరుపగల దినం. గ్రహించండి.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

గంటల పంచాంగం

శ్రీ దుర్ముఖి నామ సం. శ్రావణ శుద్ధ తదియ

1981 వ సం. ఆగస్టు 3 సోమవారం శుద్ధ తదియ ఉ. 6—45, పూ. వ. వ. 1—32. వర్జ్యం రా. 9—06 ం 10—47 కు.

1981 వ సం. ఆగస్టు 4 మంగళవారం శుద్ధ చవితి ఉ. 7—07, ఉ. వ. వ. 2—46, వర్జ్యం రా. 11—49 ం 1—33 కు.

డాక్టర్ కబుర్లు

పంచవర్ష ప్రణాళికలలో వైద్యపథకాలు-2

గత వారంలో పంచవర్ష ప్రణాళికలను రూపొందించడంలో ప్రస్తుతం ఉన్న లోటుపాట్లనుగురించి కంతవరకూ తెలుసుకున్నాము. అదే సందర్భంలో ఆరోగ్య పథకాలకి గాను ఏటేటా ఎక్కువ మొత్తం కేటాయించబడుతున్నప్పటికీ, అ మొత్తాన్ని కూడా మన ఆరోగ్య పథకాలు సమర్థవంతంగా వినియోగించలేకపోతున్నాయనీ కూడా తెలియజేశాను. వైద్య పథకాలకీ, జీవితాన్తో ఇవాలు జరుగుతున్నా పంచవర్ష ప్రణాళికలకి గల సంబంధాన్ని పరిశీద్దాం.

ప్రణాళికలనేవి ప్రజల పురోభివృద్ధికి గాను ఏర్పరచబడ్డ పథకాలు. వీటిని అక్షరాలా పాటించడంగా నిష్కర్షగా కార్యరూపానికి అమలు జరుపుతూ ఉంటుంది.

ఏ పథకాన్నైనా ప్రణాళికైనా ప్రజల ఆర్థిక సంక్షేమం పురోభివృద్ధి కొరకే కదా! అన్న రంగాలలోనూ ప్రజల పురోభివృద్ధికి తోడ్పడుటకు: నీట వసతి, గృహ వసతి, కనీస అవసరాలు, తగిన ఆహారం ఏలా అవసరమో వీటన్నిటని శక్తివంతంగా మనకూర్చుకోవడానికి ఆరోగ్య స్థితి కూడా అవసరమే కదా

గత వారాలలో వ్రాసిన వ్యాసాలను పై విషయాన్ని పరిశీలించి చూస్తే ఎంతో పథకాలకీ, ఆరోగ్య పథకాలకీ ఉన్న దగ్గర సంబంధం బోధపడుతుంది. పై విషయాన్ని క్రింద వివరిస్తాను:

మనదేశంలో పిల్లలకం ఎక్కువగా ఉంది. అందువల్ల విరక్తరోగాల ఎక్కువ (పదువు కోవటానికి అవకాశాలకోసం ఎదురుచూడటం) అందువల్ల ఉద్యోగావకాశాలు ఉండవు. ఒకవేళ ఉంటే చాలినంత డబ్బువచ్చేవిగా ఉండవు. అందువల్ల కొన్నిసార్లు శక్తి తగినంత మేరకు ఉండవు. పిష్టికాహారం లోపించడం వల్ల ఆరోగ్య క్షీణత ఏర్పడుతుంది. తరచూ రోగాలతో బాధపడవలసిన అవస్థ ఏర్పడుతుంది. రోగాలు ఎక్కువ అయినందువల్ల మరణాలు కూడా ఎక్కువ అవుతాయని వేరే చెప్పనక్కరలేదుగా.

ఈ మరణాలలో శిశుమరణాలు ఎక్కువ అని ఇదివరకు వ్రాసిన వ్యాసాలలోనూ తెలియజేశాను. ఇలా శిశు మరణాలన్నీ ఏర్పడిన లోటన్నను భర్తీ చేయడానికి ఎక్కువమంది పిల్లలను కనటం ద్వారా అర్థిక స్థితి విపరీతంగా అనేవిషయాలన్నీ వివరంగా తయారయి ఒకదానికి మరొకటి తోడై సమాజాన్ని వేడిండుటం జరుగుతున్నది.

ఈ విషయాలను పరిశీలిస్తే ఆరోగ్య పథకాలు మిగతా పురోభివృద్ధి పథకాలు సమస్వయించి నిర్వహించబడినప్పుడే సామాన్య ప్రజానికం పొందడుగు వేయగలదనే విషయం విదమవుతుంది.

వేరుపేరుగా ఈ పథకాలు అమలుపరచటం వల్ల అటు ప్రజలకీ యిటు అధికార వర్గానికీ ఏమాత్రమూ లాభం ఉండదు.

ప్రతి కుటుంబానికీ చాలినంత ఆర్థిక సదుపాయం ఉన్నప్పుడే తగినంత ఆహారం నిపించే పదుపాయాలు మొదలైనవి వారు సమకూర్చుకోగలిగి తత్ఫలితంగా ఆరోగ్య వంతమయిన జీవితాన్ని అనుభవించగలుతారు. పుట్టిన పిల్లలందరూ బ్రతుకుతారనే నమ్మకం తల్లిదండ్రులకు ఏర్పడగానే సమాజం తటతామే కుటుంబ పరిమితి ని తగ్గించటానికి ప్రయత్నిస్తారు. అలాగాకపోతే కోటాకోటి రూపాయల ఖర్చుతో నిర్వహించబడుతున్న కుటుంబ నియంత్రణ పథకం వల్ల ఎదురు చూడబడే లాభం ఉండదు.

— డా. కె. వెంకటేశ్వరరావు.

హరిజన బాలునికి ఆరేళ్ళ వెట్టి చాకిరీనుండి విముక్తి

హైదరాబాదు, ఆగస్టు 2:

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాలసంక్షేమ సంఘం పుణ్యమా అని ఒక హరిజనబాలునికి వెట్టిచాకిరీ నుండి విముక్తి లభించింది.

ఈ బాలుడు రంగారెడ్డిజిల్లా చందాపేట గ్రామ వాస్తవ్యుడైన షెడ్యూల్ కులానికి చెందిన శ్రీ పి. జంగయ్యకుమారుడు. పేరు శ్రీనివాసరావు. అరేళ్ళపాటు అతనిజాడ తెలియదు. చివరకు అతడు మెదక్ జిల్లా తేళ్ళపూర్ గ్రామంలో శ్రీ ఉప్పరపల్లి అనంత రెడ్డి ఇంట్లో వెట్టి చాకిరీ చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఆ బాలుని తల్లిదండ్రులు పత్రికలద్వారా విన్నారు.

బాలుని తల్లి అన్నయ్య ఇతర బంధువులు, ఆంజనరెడ్డి వద్దకు వెళ్ళి బాలునివదిలి పెట్టవలసిందిగా కోరారు. అతడు దానికి ఒప్పుకోలేదు. సరికదా బాలుని తల్లిని నానా మాటలు అని అవమానించడంతో లబల్లి ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘానికి విన్నవించుకున్నది. సంఘం వెంటనే రంగంలోకి దిగింది. ఆటువంటి వ్యవహారాలను చూసే డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసువద్దకు వెళ్లి బాలుని విడిపించవలసిందిగా కోరింది. కాని అధికారి ఏమాత్రం పట్టించుకోలేదు.

ఇంకచేసేది లేక సంఘం ప్రధానకార్యదర్శి పోలీసు డైరక్టర్ జనరల్ శ్రీ పి. నారాయణరావుకు, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ కె. ఆర్. వేణుగోపాల్‌కు, ఈ విషయాన్ని విన్నవించారు. శ్రీ వేణుగోపాల్ శ్రద్ధ తీసుకుని పోలీసులు మెదక్ జిల్లా కలెక్టరుతో మాట్లాడారు. కలెక్టరు వెంటనే ఆ బాలునికి వెట్టిచాకిరీ నుండి విముక్తి కలిగించారు. అటుపిమ్మట సంగారెడ్డిలోని సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో చేర్చారు.

ఈ విషయంలో వెంటనే చర్యలు కున్నందుకు సంఘం అధికారులకు ధన్యవాదాలు తెల్పుతున్నది. ఇటువంటి పుసరావృతం కాకుండా క్రిమినల్ కేసుపెట్టి అనంతగట్టుపై తగు చర్య తీసుకోవాలని సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది.

సంజయ్ - రాజులు

అయ్యా, రాక్టర్ యలమంచిలి శివాజీగారి "రాజకీయ రంగంలో రాజీవ్‌గాంధి వ్యాసం ఆంధ్రపత్రిక జూలై 8 ప్రాంతీయంగా ఉంది. రాజీవ్‌గాంధి యొక్క రాజకీయ రంగ ప్రవేశ పూర్వాపరాలను చక్కగా వివరించారు శివాజీగారు.

సంజయ్‌గాంధి మరణానంతరం, రాజకీయరంగ ప్రవేశంపై రాజీవ్‌గాంధిని కొందరు పరోక్షంగా అడిగితే తనకు రాజకీయాలు తెలియవని అందుచేత రాజకీయాలలో ప్రవేశించేదీ లేదని ఖచ్చితంగా చెప్పిన రాజీవ్ గాంధి ఇంత హటాత్తుగా రాజకీయాలలోనికి ప్రవేశించడం వెనుక ఏదో పరమార్థం ఉందన్నది సత్యసత్యం. పరమార్థం ఏమిటో తెలుసుకోలేని అవివేకులు కాదు ప్రజలు.

అంతవరకు తనకు [illegible] తెలియనన్న రాజీవ్‌గాంధి అమేథి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఉప ఎన్నికకు నామినేషన్ దాఖలు చేసిన మొదటేట నేత్రతి వక్తలపై ఆరోపణలు చేయడం ప్రారంభించారు. రాజీవ్‌గాంధి రాజకీయాలలో ప్రవేశించడంలో తన ప్రమేయం లేదన్న శ్రీమతిగాంధి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి. అంతేకాక అమేథి లోక్‌సభ నియోజకవర్గం ఉప ఎన్నికల సమయంలో ప్రధాన మంత్రి శ్రీమతిగాంధి రాజీవ్‌గాంధి తరపున ప్రచారం చేయడం ఎదవికే వచ్చు తెచ్చే విధంగా ఉంది. లోక్‌సభ ఉప ఎన్నికలలో ప్రధానమంత్రి స్వయంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం సాంప్రదాయ విరుద్ధం. అందుకుఅనో 'తాను ప్రధాన మంత్రిగా కాక రాజీవ్‌గాంధి తల్లిగా మాత్రమే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని తన చర్యను సమర్థించుకోవడం ప్రజలను వంచ్య పెట్టడానికి చేసిన ప్రయత్నంమాత్రమే

రాజకీయాలలో అంతకు ముందు 'అ, ఆలు తెలియనివ్యక్తి, అనుభవంలేని వ్యక్తి, ఆ నియోజకవర్గపు ప్రజలకుకార్యకర్తగానీ లేక మరొక విధంగానీ అంతకుముందు ఎట్టి సేవలు చేయనివ్యక్తి— రాజీవ్‌గాంధి లక్షాధిక మెజారిటీతో— ఇతర అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతుచేసి, అంతకుముందు అది నియోజకవర్గంలో తన తమ్ముడు సంజయ్‌గాంధి సాధించిన మెజారిటీకంటే అధికంగా గెలుపొందడం ఈ సందర్భంలో ఎంతైనా గమనార్హం. సంజయ్ గాంధి అకాల మరణం పాలయ్యాడనే ఒక విధమైన సానుభూతితోనా లేక ప్రధాన మంత్రి కుమారుడనే భయంతో [భయంతో] రాజీవ్‌ను అంత మెజారిటీతో గెలిపించారా ఆ నియోజకవర్గపు వోటర్లు ?

మెదక్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన ప్రధాన మంత్రి శ్రీమతిగాంధి,అమేథి నియోజకవర్గం నుండి ఎన్నికైన రాజీవ్ గాంధి ఆ రెండు నియోజకవర్గాల పట్ల పక్షపాతం చూపిస్తున్నారు. శ్రీమతిగాంధి లోగడ మెదక్ బిల్లును సంబంధించి అజిల్లా వెనుకబడి ఉన్నదని [అప్పటి వరకు ఆ సంగతి ఆమెకు తెలియదు కాబోలు: అజిల్లా! అభివృద్ధికి ఏర్పాట్లు చేయించడం జరగింది అలాగే ఇపుడు రాజీవ్‌గాంధి అమేథిని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానంటున్నారు. దేశంలో ఆ రెండు ప్రాంతాలు మాత్రమేనా వెనుకబడి ఉన్నవి దేశంలో ఎన్నో వెనుకబడిన ప్రాంతాలుండగా వాటి అభివృద్ధి గురించి మాట్లాడకుండా [illegible] ప్రాంతాల గురించే ప్రత్యేకం కృషి చేస్తానన్నడం పార్టీలు రాజకీయ పక్షపాతంచూపడం కాకపోతే మరేమిటి ?

ఈ సమితుల భరతదేశాన్ని, శివాజీ గారన్నట్లు, ఏ జయల్‌సింగ్‌కో, వి. పి. వి. నరసింహారావుకో లేక మరెవరికో శ్రీమతి గాంధి అప్పజెబుతారనుకోవడం అవివేకం. అంతటి అవివేకులు కాదు శ్రీమతి గాంధి. వంశ పారంపర్య పాలన ప్రవేశపెట్టే ప్రయత్నంలో ఒకభాగం రాజీవ్‌గాంధి రాజకీయరంగ ప్రవేశం. శ్రీమతి గాంధి ఎంత కాదని అంటున్నప్పటికి ఇది నిస్సందేహమైన విషయం. "నేటి రాజీవ్ గాంధి రేపటి భరత ప్రధాని."

టి. వి. శ్రీనివాసరావు, టి. సత్యప్రసాదరావు, అండలూరు, భీమవరం తాలూకా, [ప.గ] 534240.

కోరిక

అయ్యా, శ్రీ పి. వి. నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇక్కడ జూనియర్ కళాశాల ఉన్నప్పటికీ పాల్గొనిన సందర్భంలో ఇక్కడ డిగ్రీ కళాశాల అవసరమని చెప్పారు. అప్పటి నుండి మారుతున్న ఏ ముఖ్యమంత్రి అయిన [illegible] కపోతారా? అని స్థానిక [illegible] ప్రజలు ఆశ పెట్టుకున్నారు. కాని వారి ఆశలు వమ్ముఅయిపోయినాయి. విద్యార్థులు డిగ్రీ కళాశాల స్థాయి విద్యాభ్యాసమునకై ఎక్కడికో పోలేనిన పరిస్థితి ఏర్పడింది. ధరల పెరుగుదలతో ఒక సామాన్యుడు, ఒక ఉద్యోగి బ్రతకడం దుర్లభమైనది. [illegible] ఈ లోటుల్లోనే పై చదువులకై ఇతర స్థలాలకు పంపలేక తమ పిల్లల చదువును ఆపేస్తున్నారు. కిందటి వీరి సమావేశం పట్టదు దాటింది. ఇప్పటి స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులు తేది 3.7.81 నాడు తరగతులను బహిష్కరించి స్థానిక వ్యాపారుల సహకారంతో పుస్తకాలు పెద్దపల్లి బంద్ చేసినారు. ఇది స్థానిక పెద్ద సమస్యగా మారకముందే పురప్రముఖుల, ప్రభుత్వము వీరి కోరిక పట్ల జవాబు కావాలని విద్యార్థుల కోరుచున్నారు.

ఎం. ఏ. రహీమ్, పెద్దపల్లి విద్యార్థి సంఘం, 2.6.27.1, నల్ల పోచమ్మ వీధి, పెద్దపల్లి, (కరీంనగర్) 505 172.

7 వ తరగతి లెక్కలు

అయ్యా, ఏడవ తరగతి గణితశాస్త్రము వెలువడింది. ఆ పుస్తకము చూచునదే ఉపాధ్యాయులకు శిక్షణ పొందినారు. ప్రస్తుత చదువుతున్న ఏడవతరగతి పిల్లలు 11,12 సంవత్సరములవారు. వారు [illegible] దనుకుందాము. ఈ గణిత శాస్త్ర పాఠము సంవత్సరమంతా గా 6వతరగతిలోనే యుండుదన పిల్లలకు కొంత పునాది యుండును. కాని ఈ సంవత్సరము పుస్తకము చూసినదే. పిల్లలు భయపడుచున్నారు. మరియు అభ్యాసము 1లో 21 నుండి 32 వరకు కలగాపులగుగా లెక్కలు ఇవ్వబడినవి. ఉపాధ్యాయులు పిల్లలకు విశదపరచుటకు, పెట్టుబడి, కాలము పని కాలము, దూరము వర్తమానములకు కమ్యూన్, ప్రక్షిప్తీ ఒకేదిగ్గా చెప్పారా ? 9వ తరగతి, 10వ తరగతిలో ఉన్న లెక్కలు 7వ తరగతిలో వ్రాయబడియున్నవి. పిల్లల తెలివి 3 సంవత్సరములు పైకి ఎదగకయున్నది. 12 సం.ల పిల్లలు 10వ తరగతిలెక్కలు నేర్చుకోరా ? బలవంతముగా కుక్కిన వారు మెదడు ఏమగును ? పోయిన సంవత్సరము గణితములో బీజగణితము ప్రారంభమయినది. అట్టి పిల్లలకు ఈ సంవత్సరము ఘాతాలు, ఘాతాంకాలు సంకేత ఉపయోగము ఎట్లు తెలియును. దేశాగణితములో సరళరేఖ గీచుటలేని వారికి, త్రిభుజ నిర్మాణము, సమిశ్రిత రేఖలు, చతుర్భుజాలు, సమాంతర చతుర్భుజము ధర్మాల నిర్మాణము [10వ తరగతిలో ఇప్పుడు నేర్పబడునవి] నిర్మించగలరా? పుస్తకములో ఏ లెక్కలు పట్టుపట్టబడుటకు వలసినగలవు. మరియు మామిడి లెక్కల మాదిరికి అభ్యాసములో ఇచ్చిన లెక్కలులేవు. ఏది పట్టుపని ఎట్లు నేర్పవలయునో ఉపాధ్యాయులకే అర్థమగుటలేదు. మరియు సెకండరీ ఉపాధ్యాయులేదు, ప్రాథమికోన్నత పాఠశాలలు తడుపుతున్నారు, ప్రాథమికోన్నత పాఠశాలలు గూర్చిగాని, సాంఖ్యక శాస్త్రము వారు నేర్పలేరు. పిల్లలకు ఎట్లు బోధించగలరు మొత్తమునకు 7వ తరగతి పిల్లలకున్నప్పటికు చాలా కష్టముగా ఉన్నది. కావున విద్యాశాఖాధికారులు ఈ పుస్తకమును పరిశీలించి చూచి పాఠ్యాంశములు తగ్గించవలసినదని కోరుచున్నాను. 7వ తరగతిలో పిల్లలకు ఈ పుస్తకము పెట్టుట సమంజసముగా లేదని అందరు భావిస్తున్నారు.

సంపత్‌కుమార్, ప్రత్యేక పరిశోధకుడు ట్రంకుండ్డ, నెల్లూరు.

వినతిపత్రం

అయ్యా, దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర్యయోధులు, వారి కుటుంబసభ్యులు పడుచున్న ఇక్కట్లు గురించి అందు నివిత్తమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు తీసికొనవలసిన చర్యల గురించి నేను 1972 లోనే ఒక వినతిపత్రము తయారుచేసి దేశనాయకులకు, వివిధభారత అధ్యక్షులకు, రాష్ట్ర మంత్రులకు పంపియుంటిని. అందుకనా ఎప్పటికా పట్టించుకోనప్పటికి ఈ విషయమై శ్రీ సుబ్బారావుగారు అవిరత కృషి చేయుచూ,చివరకు స్వాతంత్ర్యయోధుడు,పార్లమెంటుసభ్యుడైన శ్రీ రాజారామతాలశాస్త్రి ద్వారా స్వాతంత్ర్యయోధులసంఘం 19.3.80న పార్లమెంటులో ప్రశ్నలద్వారా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి దృష్టికి తీసికొనివచ్చినారు. సభలో అవి తగు రీతులలో యోధుల వర్గీకరణలు మెరుగు పరచుటకు అవసరమైన చర్యలు తీసుకొంటు నని వాగ్దానము చేసియున్నారు. అందు మీదట శ్రీ సుబ్బారావు శ్రీ రాజారామతాలశాస్త్రి సహకారంతో తన వినతిపత్రమును శ్రీమతి ఇందిరాగాంధికి పంపినారు. దానిపై ఆమె శ్రీ సుబ్బారావు వినతిపత్రములో లక్ష్యంచిన కొన్నింటిని పరిశీలించ వలసినదని దేశీయాంగ మంత్రి శ్రీ జైల్ సింగ్‌ను ఆదేశించినట్లు శ్రీ శాస్త్రికీలమైన సమాధానము పంపినారు. తరువాత జూన్ నెలలో దేశీయాంగ శాఖవారు వినతిపత్రములోని అంశములను వివిధ ప్రభుత్వ శాఖలకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికు తెలియపరచుచూ వానిపై తగు చర్య తీసుకోవలసినదిగా ఆదేశించినారు. కాని ఇంతవరకు ఏ ప్రభుత్వ శాఖనూ శ్రద్ధ చూపలేదు. అందువలన నిరాశ చెందకుండా శ్రీ సుబ్బారావుగారు వినతి పత్రమును ఇంకొక వంద మంది పార్లమెంటు సభ్యులకు, ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులకు పంపి యీ స్వాతంత్ర్యయోధుల కోర్కెల సాధ్యాసాధ్యాలను నివిత్తము కృషి చేయుటకు సిద్ధగావిజ్ఞప్తి చేయుచున్నారు. సమస్త గౌరవనీయ భారత స్వాతంత్ర్యయోధుల సమిష్టి కృషి చేయుచున్నారు. ఈ సమస్య మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ అంజయ్యగారు భట్టం శ్రీరామమూర్తిగారు మన ఆంధ్ర పార్లమెంటు సభ్యులకు రాష్ట్ర మంత్రులకు పార్టీలకు పార్టీలకు కాకుండా ఇరువురు స్వాతంత్ర్యయోధుల బిడ్డల విషయమై మొట్టమొదటి నుంచియు నిర్లక్ష్య భావాలు కనిపించు చున్నందులకు స్వాతంత్ర్యయోధులందరు చింతిస్తున్నారు.

అలేఖ్య వెంకటసుబ్బారావు, స్వాతంత్ర్య యోధుడు, పకాం అనంతపర్తి [టా.గ]

వంతెనని గురించి

అయ్యా, మా మూరమండ గ్రామము నుండి వుండేపేట పోవు దారిలో మూడు వంతెనలు ప్రమాద కరముగా గతిలో వస్తులో ఉండి ప్రయాణము చేయుచున్న వాహనములకు జనులకు ఇటుకము కల్గించుచున్నవి. అచ్చటి రాత్రిళ్లు కనబడుటకు ప్రమాద సూచికలు ఏమియును లేవు. వంతెనల ముందు మాత్రము "వంతెన ప్రమాదముగా వున్నది" అను పొచ్చరిక మాత్రము నందత్సరము నుండి దర్శనమిచ్చును. కాని దానిని ప్రభుత్వము వారు గాని, ఆయా గ్రామ పంచాయితీ వారు గాని వాటిని పునర్నిర్మించుట లేదు.

టి. సుబ్రహ్మణం, సత్తిరాజుగారి కుమారుడు, ముమ్మిడి వరూ కడియం, [టా.గ.]

మనవి

అయ్యా, 'మహిళా [illegible]' పాల్గొని పోదరియాణులు ఏదో [illegible] పోటో ప్రచురింపబడాలనే తపన తోనే పాల్గొంటున్నారు. అదీ కాకుండ 11—12. సం.ల మధ్యగల బాలికలు వరకట్నాలు వర్షాంతర వివాహాలు, ప్రేమ వివాహాలు గురించి అనుభవం ఉన్నట్లు వ్రాస్తున్నారు. అలా కాకుండా అనుభవజ్ఞుల నుండి అభిప్రాయాలను సేకరించడం ఉత్తమం' అని. ఈ లేఖ ద్వారా మనవి చేసుకొంటున్నాను.

గుత్తుల వెంకటేశ్వరరావు, రావుల వెరువు. అమలాపురం తాలూకా, —533201

ఇంటర్ విద్యార్థుల విజ్ఞప్తి

అయ్యా, మన ప్రభుత్వము ప్రతి సంవత్సరము పేల్ అయిన విద్యార్థికి 5 లేక 10 మార్కులు గ్రేస్ యిచ్చి వారిని పాస్ చేస్తుంది. ఈ మార్కులకు సంబంధించి ప్రభుత్వము తొందరలో ఒక నిర్ణయం తీసుకోవలసి వుంది. ఒక విద్యార్థి పరీక్షలలో మొదటసంవత్సరమందు కొన్ని పేపర్లు రెండవ సంవత్సరము అన్ని పేపర్లు వ్రాసి యుండిరనుకో. ఆ సమయములో అతనికు రెండవ సంవత్సరములో అన్నిపేపర్లు పాసు అయియుండి మొట్టమొదటి సంవత్సరము ఏ పేపర్లోనైన పాసుకాని ఎడల ప్రభుత్వము అతనికిలేని పేపర్లకు గ్రేస్ మార్కులు వేసి పాస్ చేయాలని విద్యార్థులు అభ్యర్థిస్తున్నారు.

ఇ. టి. రవీంద్రనాథ్, ఛానల్ స్ట్రీట్ విధి 4—1—143, హిందూపురం.

స్వంత ఇళ్లు లేక

స్వంత ఇళ్లు లేక
లద్దె ఇళ్లతో అవస్థపడే
సామాన్య ఉద్యోగులకు సంతోషంగా
స్వంత ఇంటిపథకాలు ప్రవేశపెట్టి
ప్రజాక్షేమమే మీక్షేమంగా భావించి
ఆంధ్రప్రదేశను
అభ్యుదయపథంలో నడిపించే
మామంచి ముఖ్యమంత్రి
శ్రీ అంజయ్యగారూ అంటుకోండ
నా అభినందనలు !

ఎల్.సి. చంద్ర, జర్నలిస్ట్, సబ్‌స్టేషన్ క్వార్టర్స్, ధర్మవరం—515672.

మరొ మహాతుడు

అయ్యా, సంజయ్ ప్రథమ వర్ధంతి సందర్భమున ప్రత్యేక టివి లాబీల్లో విడుదల చేసి సంజయ్‌ను స్వజాతీయ నాయకులతో పోల్చుటా కాంగ్రెస్ నాయకులు చేస్తున్న భజన చూస్తుంటే పట్టలేక నిలువుకోలేటానికే వీరు ఇంత మూడభక్తిని ప్రదర్శిస్తున్నారనే అనుమానం కలుగకమానదు. స్వాతంత్ర్యం సంపాదించిన జాతీయ నాయకులతో సామాన్య పార్లమెంట్ మెంబరు అయిన సంజయ్‌ను పోల్చుటన్నాడంటే వారు ఎంత అజ్ఞానులుగా ప్రవర్తిస్తున్నారో వూహించుకోవచ్చు. అధికారం తమ చేతుల్లో వుంది కదా అని సంజయ్ తపాలా బిళ్ల వేసినా, సంజయ్ నాణెం ముద్రించినా, సంజయ్ చలనచిత్రం తీసినా సంజయ్‌ను భారత ప్రజలు ఎన్నికే జాతీయ నాయకునిగా నిర్ణయించరు.

బాబూ వెంకట్, కురెళ్లపాడు,ఏలూరు తాలూకా [ప.గ]

వసతిగృహం

అయ్యా, చిత్తూరు జిల్లా మదనపల్లి తాలూకాకు చెందిన బీరంగి కొత్తకోట మదనపల్లి తలుపాల అంటుటది ఈగ్రామంలో సుమారు 28 ఏండ్ల క్రితం ఉచిత పాటశాల స్థాపించబడింది విద్యార్థుల సంఖ్య అధికం ఉండగా పెరిగి ఈనాటికి దాదాపు 800 మంది బాల బాలికలు ఉన్నారు. ప్రాథమిక పాటశాలలు ఉన్నాయితో కూడ మూడు ఉన్నవి ఇరుకులోనూ విద్యార్థుల సంఖ్యలు కలిగియు ఇళ్లల్లో ఈ గ్రామంలో విద్యాభివృద్ధి కొనసాగుతున్నా విద్యార్థులకు సరి లేని వసతి కల్పించబడకపోవడం విచారకరం. ఉన్నత పాటశాలలో ప్రతి సంవత్సరం చుట్టుప్రక్కల పది, పన్నెండు ఎల్లల నుండి విద్యార్థులు వచ్చి చేరుతుంటారు తరగతి గదులకు తగినంత వసతి లేకపోవడం ఇక్కడ పొట్టకూటి కొరకుగాను, గ్రామం ఇంత గ్రామానికి ఒక వసతి గృహం లేకపోవడం శోచనీయం. పాటశాలయందు స్థానికులను, చుట్టు ఉన్న ఎల్లలలోపల కల విద్యార్థులలో పరిజన, గిరిజనులు ఆర్థికంగా మెరుగుపడినవారు ఎంతో స్వల్పం. రూము బాడుగలు, భోజనపు ఖర్చులు భరించడం వారికి సాధ్యం కాని పని. ఈ దృష్టితో శ్రమకు వోర్చి చదువుకై మండలపల్లెకు వెళుదామంటే అక్కడ పాటశాలల్లో వసతి గృహాలలో సీటు దొరుకుతుందన్న నమ్మకంలేదు విద్యార్థులకు సంబంధించిన ఈ సమస్యను ఎవ్వరూ ఆలోచించడం లేదు బలహీన వర్గాలను పైకి తేవాలన్న ధ్యేయంగల ప్రభుత్వం యిటువంటి బీద విద్యార్థుల బాగుకుదలను గుర్తించి వారికి కొత్తకోట గ్రామంలో భోజన వసతి గృహం ఏర్పాటు చేసే అవసరం ఎంతయినా ఉంది.

సంపతికోట హుసేన్‌ఖాన్, 8—55, స్థంభావీధి, బీరంగికొత్తకోట, మదనపల్లె తాలూకా (చిత్తూరు)

రాతుల ఇబ్బంది

అయ్యా, హిందూపురం తాలూకా శిరవరం హిందూపురం తనఖా బ్యాంకు వారు పనుళ్లకు గ్రామాలకు పోయి బస్సులు చేస్తూ రైతులకు ఇబ్బంది కల్గిస్తున్నారు. ప్రజలకు తిన తిండి లేదు. పశువులకు మేత లేదు. వర్షాలు లేవు గాన ప్రభుత్వమువారు బ్యాంకు బాకీ వసూలు వచ్చు వరకు నిలువుదల చేయవలెనని కోరుతున్నాము.

కె. సుబ్బరాయుడు, పర్వతపేట, శిరవరం (అనంతపురం).

మాడూరి సమస్య

[ఈ క్రింది మా వూరు సమస్య ఎందెందు వారందరికీ ఒక వెలలేని పాటు అంధ్రపత్రికి పంపుతాము. రికార్డాన్ని బట్టి విజయవాడ, హైదరాబాద్ టివిస్‌లలో ఏదో ఒకటి పంపగలవను. ఈ సమస్య పోస్టుకార్డులపై మాత్రమే వ్రాసి పంపగలరు.]

గోవిందవాడ

మా వూరికి మంచినీటికొరత ఉంది.

కె. సుందర రాజారావు, గోవిందవాడ, వయా చిదుపుకల్లు [అనంతపురం] 515870.

సంకిరెడ్డి పల్లి

మా వూరిలో గ్రంథాలయంలేదు.

కె. వెంటారెడ్డి, సంకిరెడ్డిపల్లి, పనపర్తి తాలూకా (మ. ప.)

పద్మనాభరాజపేట

ఇక్కడ పంచదార బాగా దొరకటం లేదు.

ఎం. వి. కృష్ణ, పద్మనాభం జాపేట, పులపర్తి పాడు, యలమంచిలి తాలూకా (విశాఖ).

సినిమారంగం

పి. శశిభూషణ్

"మా సినిమాటోగ్రఫీ పిడుగుపడ్డ కోపం మేం చిత్రాలను తీయవలసొస్తోంది మాకు పంపిణీ సంస్థ ఉన్నందువల్ల మా చిత్రాలను విడుదలవంతో బాగా ఎక్స్ప్లాయిట్ చేయడానికి వీలవుతోంది. అంతేగాని, ఈ స్టూడియో, డిస్ట్రిబ్యూషన్ సంస్థలు లేకపోతే నేపథ్యం ఈ చిత్ర విద్యాలయంలో ప్రవేశం ఉండేదాన్నికాను. రిమ్మక్రమ, ఎక్కువ. పరితం తక్కువ. పైగా ఈనేళ పబ్లిసిటులతోపాటు రచయితలు, దర్శకులు, సాంకేతిక నిపుణులందరూ చాలా బిజీగా ఉన్నారు. షెడ్యూల్స్ ప్లాన్ చేసుకోవటం కష్టమైతే, ప్లాన్ ప్రకారం చిత్రం పూర్తి చేయటం మరింత కష్టమవుతోంది కూలంకషంగా చర్చించి, చక్కని స్క్రిప్టు తయారు చేసేంత వోపిక, వ్యవధి రచయితలకు గాని, దర్శకులకు గాని, లేదు. అందుచేత, ఇతర భాషల్లో తయారైన చిత్రాల హక్కులను కొనుక్కోవలసి వస్తోంది. అన్నారు పర్వతనేని శశిభూషణ్. ఈయన విజయవాడలో 1952 సెప్టెంబరు 7న జన్మించారు విద్యార్థికుల [ఎం. కామ్].

ఈయన తొలుత డి. రామానాయుడు గారితో కలిసి తమిళంలో మధుర గీతం నిర్మించారు. ఇది విజయవంతమయిన చిత్రం కింద లెక్క. మద్రాసు, కోయంబతూరు, మధుర ప్రాంతాలలో పది వారాలకు పైగా ఆడింది తమిళనాడు ప్రభుత్వం అవార్డు కూడా యిచ్చింది. ఆ అవార్డు ఒక్కటే మాకు మిగిలింది. పిక్చర్ మీద వచ్చిన రాబడి అంతంత మాత్రమే అన్నారు శశిభూషణ్. ఆ తర్వాత ఈయన తి డి ప్రసాద్ [illegible] కలసి "అబ్బదమ్ములు సవాల్" [illegible] ఇది కుదరడం మంచి రిమేక్. స్టైలిష్‌గా నిర్మించిన చిత్రం "ఇద్దరూ ఇద్దరే" తదుపరి చిత్రం సీతే రాముడేతే [illegible] రిమేక్

ఈ రిమేక్ వల్ల [illegible] ఉంది. ఎంత ఇబ్బందులో మునిగి [illegible] కోవచ్చు కాని సాంఘిక చిత్రం కాక [illegible] అక్షన్ పిక్చరో అయితే, అంచనా మించి పోవచ్చు. అలాటి క్షణంలో పిక్చర్ నిండు తాంకోసం చేర్పులు, మార్పుల వల్ల నిజబిత్తో [illegible]



చిత్రం [illegible] వేసుకుందన్నారు శశిభూషణ్

ఇప్పుడు శ్రీపాలి స్టూడియోస్ [illegible] లిమిటెడ్ కోసం కొత్తగా ఒక చిత్రం [illegible] నాకి వన్నాలు చేసు న్నారు. భాగ్య [illegible] తమిళంలో తయారు చేసు న్న [illegible] ఏళు వాట్కల్" అనే చిత్రం అత్యద్భుత రూపొందుతూందని వెలిపి, హక్కు [illegible] కోవారు అన్నారు. 25 వరకు హైదరాబాదులో ఒక [illegible] లలో పూర్తవుతుంది చంద్రమోహన్, శరత్‌బాబు, రాధిక ముఖ్యపాత్రలు [illegible] ముళ్లపూడి సంభాషణలు, మహదేవన్ [illegible] బాలాజీ ఛాయతో బాపు దర్శకత్వం [illegible]

కిష్కింధా కాండ

—యామిజాల పద్మనాభ శాస్త్రి—

30 వ సర్గ

శుద్ధ్యర్థాస్యాలు తరువాతశోభాః
ప్రహర్షితా పాంసు సముత్థితాంగా
మదోత్కటాస్సంప్రతియుద్ధలుబ్ధా
వృషా శవాం మధ్యగతా వదంతి 38

శారద గుణము సంబంధముతో పెరిగిన రూప సంపద కలవై ఉత్సాహముతో ఉప్పొంగుతూ ధూళి క్రిమ్మిన ఒడళ్లతో మదించిన వృషభాలు ఆవుల వదుము మండి పరస్పరముపోరాడుటకు రంకెలు వేస్తున్నాయి.

సమున్నతం తీవ్ర తరామరాగా
క

అభివృద్ధికి అంతర్జాతీయ సహకారం అవశ్యకతపై పి. వి. వివరణ

కునీకున్, ఆగస్టు 2:

అట్లాంటా అధినాయక సమావేశంలో నేనన్న, వర్తమాన దేశాల మధ్య అర్థిక అభివృద్ధి గురించి వెల్లడి అయిన అభిప్రాయాలు మంచి ఫలితా లివ్వాలనిగానే ఉన్నాయని ఇక్కడ సమావేశమైన ఈ దేశాల విదేశాంగ మంత్రులతో అభిప్రాయపడ్డారు. అట్లాంటాలో జరిగే అధినాయక సమావేశానికి ఏర్పాట్లు, చర్చనీయాంశాలు గురించి వీరు చర్చించారు.

ఈ విదేశాంగ మంత్రుల రెండురోజుల సమావేశం నిన్న ప్రారంభమైంది. అట్లాంటా అధినాయక సమావేశంలో వెల్లడయిన అభిప్రాయాలు కనీకున్ అధినాయక సమావేశం విజయానికి తోడ్పడగలవని, అందుకు కృషి చేయాలని వారు నిశ్చయించుకున్నారు.

అధినాయకులు చర్చించబోయే అజెండా అంటూ ఉండరాదని, ఉత్తర, దక్షిణ దేశాలు ఎదుర్కోవాల్సిన ఆహార సమస్యలు, వ్యవసాయాభివృద్ధి, ఆర్థిక, ద్రవ్య సంబంధమైన సరిస్కరణలు వారు క్షుణ్ణంగా చర్చించాల్సి ఉంటుందని విదేశాంగ మంత్రులు అభిప్రాయ పడ్డారు.

ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ, శాంతి సుస్థిరతలు అభివృద్ధిపై ఆధారపడి ఉంటాయని, అభివృద్ధి అనేది అంతర్జాతీయంగా దేశాల మధ్య సహకారం ఆరోగ్యకరంగా సాగినప్పుడే సాధ్యమని అంతా అంగీకరిస్తున్నప్పటికీ విషయమేమని మెక్సికో విదేశాంగ మంత్రి శ్రీ జార్జి కాస్టాండేడా అన్నారు. దేశాలు తమ తమ ప్రయోజనాల కోసమే గాక, ప్రపంచ రాజకీయ, ఆర్థిక విధానాలనే పునర్వ్యవస్థీకరించుకోవాల్సిన సమయం వచ్చిందని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి మెక్సికో ఆతిథ్యం ఇస్తోంది. 22 దేశాల విదేశాంగ మంత్రులు ఈ సమావేశాలకు హాజరయి తమ తమ అభిప్రాయాలు వెల్లడించారు.

భారత విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ వర్తమాన దేశాల పరస్పర సహకారానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని, ఇందుకు అనుగుణంగా ప్రజాభిప్రాయాన్ని తీర్చి దిద్దుతున్నారని, వారి మద్దతు అవసరమని గుర్తించాలని అన్నారు.

ఉత్తర, దక్షిణ దేశాల మధ్య సహకారాన్ని గురించి చర్చించడానికి అట్లాంటా అధినాయక సమావేశంలో సంపన్నదేశాలు అంగీకరించాయని అన్నారు. ఇదివరలో ప్రపంచ రాజ్యాల మధ్య ఈ విషయంపై చర్చలకు విఫల ప్రయత్నాలు జరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

అట్లాంటా సమావేశం కూడా కొన్ని పరిణామాలు విధించిన సంగతిని ఆయన గుర్తు చేశారు. అలాంటి ఆడ్డంకులేవీ అక్టోబరులో జరిగే అధినాయక సమావేశానికి అడ్డు రాకుండా కృషి చేయాలన్నారు.

అభివృద్ధి కృషిలో అంతర్జాతీయ సహకారానికి ఆటంకం ఆయ్యే సమస్యలను చర్చించి పరిష్కరించడం ఎంతైనా అవసరమని అన్నారు. అధినాయకులు వీటిని చర్చించి పరిష్కారాలు సూచించాల్సి ఉంటుందన్నారు.

చైనా విదేశాంగ మంత్రి శ్రీ హువాంగ్ హువా, హంగేరీ దేశాల నుంచి వైజ్ఞానికులూ, వెనిజులా విదేశాంగ మంత్రులు, సంపన్న దేశాల నుంచి అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ అలెగ్జాండర్ హేగ్, పశ్చిమ జర్మనీ నుంచి శ్రీ హాన్స్ డీట్రిక్, జపాన్ నుంచి సునావో సోనోడా బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ కారింగ్టన్ సమావేశానికి హాజరైన వారిలో ఉన్నారు.

కత్తిపీటకు లైసెన్స్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2:

బట్టు సెలుకున్నా, బట్టి పెట్టుకున్నాలక్కపుడు ఎన్ను వసూలు చేసేవారట. ఇప్పుడు మనుకు హైదరాబాద్‌లో కత్తిపీటకు కూడా లైసెన్సు తెచ్చుకోవలసి వస్తుంది.

మారణాయుధాలలో కత్తిపీటను కూడా చేర్చాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. కత్తులు, బాకులు, చాకుల వంటి ఆయుధాలు లైసెన్సులేకుండా ఇంటిలో వుంచుకోవడం నేరంగా భావిస్తామని ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య ఆదివారం సచివాలయంలో విలేకరులకు చెప్పారు. కత్తిపీటకు కూడా లైసెన్సు విధిస్తారా అని విలేకరులు ప్రశ్నించగా అల్లరికి అవకాశమిచ్చే అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అయితే కత్తిపీట అనేది కత్తి అనే తప్ప తెలంగాణా ప్రజలు వ్యవహరించే 'తాటిపీట' అని ముఖ్యమంత్రి గ్రహించినట్లు కనిపించలేదని వ్యాఖ్యానించారు.

ఇంటిలో వాడే చాకులు వెంట పెట్టుకని తిరిగితే నేరం అవుతుందని ఆయన వివరణ ఇచ్చారు. మత సంబంధమైన ఆయుధాలకు కూడా లైసెన్సు అవసరమని చెప్పారు.

ప్రజలు ఈ ఆయుధాలు ప్రభుత్వానికి స్వాధీనం చేయాలని ఆయన అన్నారు. ఈ ఆయుధాలు వుంచుకోవడానికి వ్యతిరేకంగా త్వరలో ఒక చట్టం రూపొందిస్తామని చెప్పారు.

ముంతిశర్మ ఈ లోపు నగరంలో శాంతి భద్రతల గురించి చర్చించిందని, మతశక్తులు, గూండాలపై తీవ్ర చర్యకు సిద్ధాలు చేసిందని తెలిపారు. అల్లర్లు రెచ్చగొట్టే అన్ని కార్యక్రమాలు నిషేధిస్తామని అన్నారు.

వైభవంగా రంజాన్ వేడుకలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 2

రంజాన్ నెల ఎనిమిదవ సందర్భంగా ఆదివారం ఇక్కడి వివిధ ప్రాంతాలు ఈద్‌గా వద్ద దాదాపు ఒకటిన్నర లక్ష మంది ముస్లింలు ప్రార్థనలు చేశారు. మక్కా, మదీనాలకు చెందిన మౌలానా మునీరుద్దీన్ ప్రార్థనలకు నాయకత్వం వహించారు.

ఈ ఏడాది వర్షం భారీ షామియానాలు వేసి ప్రార్థనలకు ఏర్పాటు చేశారు. అయితే వర్షం వల్ల ప్రార్థనలకు కొంత అంతరాయం కలిగింది. పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

మసీదులన్నీ ప్రార్థనలు జరిగాయి. ముస్లిం సంప్రదాయం ప్రకారం అత్తరు పూసిన కోటు షేర్వానీలు ధరించిన ముస్లింలు ఈదీ ముబారక్ శుభాకాంక్షలు అందజేసుకుంటూ సందడిగా కనిపించారు. ఈద్ సందర్భంగా అనేక మంది హిందువులు తమ ముస్లిం మిత్రులను కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

ఢిల్లీలో

న్యూఢిల్లీ, ఆగస్టు 2:

ఢిల్లీలో ముస్లింలు ఆదివారం 'ఈదుల్ ఫితర్' వేడుకలు ఆనందోత్సాహాలతో గొప్పగా జరుపుకున్నారు. వెల రోజుల రంజాన్ వేడుకలు ఈ పండుగతో ముగుస్తాయి. ప్రపంచంలోని ముస్లిములందరికీ రంజాన్ నెల చాలా పవిత్రమైనది. ఈ నెల రోజులు వారు ఉపవాసాలు, ప్రత్యేక ప్రార్థనలతో గడుపుతారు.

ఇక్కడి జామా మసీదులోను, ఈద్గాలోను ఇతర చిన్న, పెద్ద పండుగలు అన్నింటిలోనూ ముస్లింలు చిన్నవారు పెద్దలు కొత్త దుస్తులు ధరించి సామూహిక ప్రార్థనలు జరిపారు. ఈద్గాలో జరిగిన ప్రార్థనల్లో పరిశ్రమాంగమంత్రి శ్రీ జైల్ సింగ్, జామా మసీదు ప్రార్థనలలో ఢిల్లీ సిక్కు గురుద్వారా అధ్యక్షుడు జోగిందర్ సింగ్ పాల్గొన్నారు.

ఈద్గాలో సుమారు లక్షమంది, జామా మసీదులో 50 వేల మంది సామూహిక ప్రార్థనలలో పాల్గొన్నారు. జామా మసీదు ప్రార్థనల సందర్భంగా ఇమాం సయ్యద్ అబ్దుల్లా బుఖారి కుతుబీ ఉపన్యాసం చేశారు. దేశానికి శాంతి సమృద్ధులు కలగాలని కోరారు. ఈ రెండు మసీదులలో జరిగిన ప్రార్థనలలో ముస్లిం దేశాల దవుత్యోద్యోగులు పాల్గొన్నారు. పోలీసులు ఈ ప్రార్థనలకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనా జరగకుండాచూశారు.

కొన్ని మారుమూలప్రాంతాలలో ఈ సందర్భంలో కొన్ని దుకాణాలు వెలిశాయి. వాటిలో బేరాలు బాగా జరిగాయి. ముషీరాబాద్ జోనులో ఇరవై ఆరు సభ్యుల బృందం ఇక్కడ నుండి షిల్లాంగ్‌కు బయల్దేరి వెళ్లింది. ఈ బృందంలో అఖిల అస్సాం గణసంగ్రామ్ పరిషత్ ప్రతినిధులు ఇద్దరు, అఖిల అస్సాం విద్యార్థుల సంఘం (ఆసు) ప్రతినిధులు ఇద్దరు ఉన్నారు.

ఆసు అధ్యక్షుడు శ్రీ ప్రఫుల్లకుమార్ మహంత, ప్రధాన కార్యదర్శి శ్రీ భగతకుమార్ పుకన్ గణసంగ్రామ్ పరిషత్‌కు చెందిన శ్రీ ప్రదీప్‌రెడ్డికా, శ్రీ అరూప్ బోర్పోలాయ్ ఈ బృందంలో ఉన్నారు.

షిల్లాంగ్‌కు బయల్దేరే ముందు గణసంగ్రామ్ పరిషత్ కన్వీనర్‌గా ఒకరైన శ్రీ బిరాజ్‌శర్మ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ కేంద్ర అధికారులతో సమావేశం ఇష్టాగోష్టి సమావేశం వంటిది కాబట్టి పరిషత్ చిన్న ప్రతినిధి వర్గాన్ని పంపడానికి నిశ్చయించినట్లు చెప్పారు.

అధికారులు నిర్దిష్టమైన సూత్రం ఏర్పాటు ప్రతిపాదిస్తే దానిపై తగు చర్య జరుపుకోవడాన్ని ఈ బృందం పరిషత్ కార్యవర్గాన్ని విచారిస్తుందని ఆయన తేల్చారు.

నాగాలాండ్‌లో

కోహిమా, ఆగస్టు 2:

నాగాలాండులోని వివిధ ప్రాంతాలలో ఈద ఉల్ ఫితర్‌ను వైభవంగా జరుపుకున్నారు.

నాగాలాండు రాజధాని కోహిమాలో వందలాది మంది ముస్లింలు అస్సాం రైఫిల్స్ గ్రౌండ్స్‌లో ఈద్ ప్రార్థనలు జరుపుకున్నారు. తర్వాత వారు ఇతర వర్గాలతో పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

కర్నూలులో

కర్నూలు, ఆగస్టు 2:

కర్నూలులో రంజాన్ ఈద్ ప్రార్థనలు ప్రశాంతంగా జరిగాయి. 30 వేల మంది ముస్లింలు ప్రార్థనలో పాల్గొన్నారు.

ముస్లింలు రంగురంగుల బట్టలుధరించి వివిధ పాపాలాలో ఈద్‌కు వచ్చి ప్రార్థనలు చేశారు.

ఆళ్లగడ్డ, పాణలమర్రి, నంద్యాలలోకూడా ముస్లింలు ఈద్ ప్రార్థనలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని పోలీసులు తెలిపారు.

ఆదోనిలో రేపు ఈద్ ప్రార్థనలు

అయితే ఆదోనిలో మాత్రం ఈద్ ప్రార్థనలు రేపు [సోమవారం] జరుగుతాయి. ఈద్‌లో కాకుండా మసీదులోని ప్రార్థనలు జరుపాలని ఆదోని శాంతి సంఘం నిర్ణయించింది.

పటనిణంలో 30వ సెక్షన్ అమలులో వున్నది. పోలీసులు గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు.

కర్నూలుజిల్లా ఎస్. పి. శ్రీ స్వరణ్‌జిత్ సేన్ ఇక్కడ మకాం చేశారు.

కల్వకుర్తి, ఆగస్టు 2:

మహారాష్ట్ర ప్రభుత్వ రోడ్డురవాణా సంస్థ బస్సు, ఒక ట్రక్కు ఢీకొట్టి 18 కిలో మీటర్ల దూరంలోని వాట్‌పూర్ టికట్ సమీపంలో గుర్తుకున్న పరితంగా ఇద్దరు స్త్రీలు మరణించారు.

షిల్లాంగ్‌కు అస్సాం ఉద్యమ నాయకుల ప్రయాణం

గౌహతి, ఆగస్టు 2

అస్సాంలోని విద్యార్థులు మరియు కేంద్ర ప్రభుత్వాధికారులతో చర్చలు జరపడానికి నలుగురు సభ్యుల బృందం ఇక్కడ నుండి షిల్లాంగ్‌కు బయల్దేరి వెళ్లింది. ఈ బృందంలో అఖిల అస్సాం గణసంగ్రామ్ పరిషత్ ప్రతినిధులు ఇద్దరు, అఖిల అస్సాం విద్యార్థుల సంఘం (ఆసు) ప్రతినిధులు ఇద్దరు ఉన్నారు.

ఆసు అధ్యక్షుడు శ్రీ ప్రఫుల్లకుమార్ మహంత, ప్రధాన కార్యదర్శి శ్రీ భగతకుమార్ పుకన్ గణసంగ్రామ్ పరిషత్‌కు చెందిన శ్రీ ప్రదీప్‌రెడ్డికా, శ్రీ అరూప్ బోర్పోలాయ్ ఈ బృందంలో ఉన్నారు.

షిల్లాంగ్‌కు బయల్దేరే ముందు గణసంగ్రామ్ పరిషత్ కన్వీనర్‌గా ఒకరైన శ్రీ బిరాజ్‌శర్మ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ కేంద్ర అధికారులతో సమావేశం ఇష్టాగోష్టి సమావేశం వంటిది కాబట్టి పరిషత్ చిన్న ప్రతినిధి వర్గాన్ని పంపడానికి నిశ్చయించినట్లు చెప్పారు.

అధికారులు నిర్దిష్టమైన సూత్రం ఏర్పాటు ప్రతిపాదిస్తే దానిపై తగు చర్య జరుపుకోవడాన్ని ఈ బృందం పరిషత్ కార్యవర్గాన్ని విచారిస్తుందని ఆయన తేల్చారు.

అమెరికాలో 362 వేల మంది భారతీయులు

న్యూయార్కు, ఆగస్టు 2:

అమెరికాలో 362 వేల మంది భారతీయులున్నట్లు 1980 జనాభా లెక్కల ద్వారా తేలింది. వారిలో వాలా మంది వేడిమి ఎక్కువగా వుండే పశ్చిమకోస్తాలోవున్నారు.

మొదటిసారిగా భారతీయుల లెక్కింపు జరిగింది. ఇదివరలో వారిని కాకేషియన్లుగా పరిగణించేవారు. ఆసియా వాసులలో ఇతరులు కూడా ఆ లెక్కలోకి వచ్చేవారు.

నగరంలో నిషేధాజ్ఞలు

హైదరాబాద్, ఆగస్టు 2:

ఈనెల 3వ తేదీ ఉదయం 6 నుండి 9వ తేదీ అర్ధరాత్రి 12 గంటలవరకు పటాన్‌చెరువులో జరిగిన సమావేశాలు, పూర్తయినందున అసెంబ్లీ పోలీసుకమిషనరు అనుమతి లేకుండా జరపకూడదని, పెళ్లి వూరేగింపులు చార్మినార్ డివిజన్, మీర్ చౌక్, మంగళ్‌హాట్, గోషామహల్, అసీఫ్‌నగర్, కాచిగూడ ప్రాంతాలలో ఎప్పుడు ప్రారంభమయ్యేది, ఎప్పుడు ముగిసేది ప్రారంభమయ్యేది [illegible] ఉదయం [illegible] తెలియచేశారు. [illegible] ఆదేశాలలో ఉన్నప్పుడు [illegible] ఆయుధాలు హస్తగతమైతే తిరుగరాదని [illegible] ఉద్యోగులకు, అనుమతిపొందిన [illegible] వాటికి, శవాలను తీసుకెళ్లే వాహనాలకు మాత్రం గార్డులకు ఈ నియమం వర్తించదు.

ఎవరా పెద్దబాబు?

హైదరాబాద్, ఆగస్టు 2:

ఒక్కొక్క స్థలానికి ఒకవిధంగా ప్రాముఖ్యత ఒకేసారి వచ్చిందంటే అది మంచిగానీ, చెడుగానీయండి వదలడం సాధ్యమయ్యే పనికాదు.

అందుకే అనేక పుణ్యక్షేత్రాలు ఏదో ఒకమంచిదానికి ప్రాతస్థ్యం పొందగా దానివెంటే మరో చెడుకూడా ప్రసిద్ధి కెక్కుతాయి

ఉదాహరణకు లైంగిక వాంఛను తీర్చుకొనేందుకు కొన్ని ప్రదేశాలు అనుకూలంగా ఏయారలయితే ఇక మాన్పించడం సాధ్యమయ్యే పనిగాదు. నగరంలోని "పబ్లిక్ గార్డెన్"మందు ప్రాంతం ఇందుకు శాశ్వతంగా ప్రసిద్ధి పొందినది.

లైంగిక వాంఛలు తీర్చుకోవడం అన్నది వారివారి స్థాయిని బట్టి పెద్ద పెద్ద హోటళ్ళ నుండి ఆటస్థలాలు, ఉద్యానవనాలు, కేవలం పశువులు గొడుగై అన్నట్లు ఏలాంటి అచ్ఛాదన లేకుండాలేని అకాశం క్రింద అయ్యుండేటి అయిందని సంతృప్తి పడుతూ ఉంటారు. ఎవరిదారివారిది. కానీ నచ్చిన చిక్కట్లా ఇతరులకు జుగుప్సు కలిగించ కూడదు. ఈ బాధ్యత ప్రభుత్వం నాదీఅని చేతుల్లోకి తీసుకొన్నది.

ఆకారణంగానే పోలీస్ కంట్రోల్—దూరం క్రీడిలో రాత్రి తొమ్మిది దాటి నిశ్శబ్ద గలవారు అక్కడ బస్‌స్టాప్‌లో నిలబడటం దుర్లభమైపోతోంది నానాటికీ.

ఈ సందర్భంగా జరిపే వ్యాపారంలో వ్యభిచారిణుల మధ్య ఘర్షణలు, ఎదాయితేలు ఒక సామాన్యవిషయమైనది. దినపరి మామూళ్ళవసూళ్ళు జరిగేనాటి 'ఇస్పాటా లేక పెదబాబు గారికి చెప్పమంటావా?" అని వృద్ధ స్త్రీ యువతులను గడగడలాడిస్తుంటే ప్రాణాన జగర ముక్కుమీద వేలువేసుకోవాలా... లేక ఆ "పెదబాబు" ఎవరబ్బా అని ప్రశ్నించుకోవాలా? అన్నవి నిన్నటికీ, నేటికీ చిక్కు ప్రశ్నలుగానే మిగిలాయి.

కొద్ది వేల క్రితమే ఇక్కడ ఒక స్త్రీని హత్య చేసినట్లు విన్నాము. కాని స్థల మహత్యం మాత్రం వదలడం లేదు.

రాజసౌధాల్లో దొంగలు పడటం కథల్లో చదివాము. పోలీసు ఆఫీసర్ల ఇండ్లలో దొంగిల లాపడం కూడా వింటున్నాము—మరి పట్టాన్ని అపాలు జరిపే పోలీస్‌కంట్రోల్ రూం క్రీడిలో బజారు వ్యభిచారం అంతగా చొచ్చుకొని వివరయం కాకపోవటమ్.

కానీ నగరంలోని అనేక ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఇక్కడ నుండి కూడా బస్సులు ఎక్కాలి కదా. . . .

(హ. న.)

అత్యవసర సేవల ఆర్డినెన్సుపై ఫెర్నాండెస్ భయాలు

బొంబాయి ఆగస్టు 2:

అత్యవసర సేవల ఆర్డినెన్సును ప్రభుత్వం అనేక విషయాలను దృష్టిలో ఉంచుకుని చేసి ఉంటుందని పాంథ్ మజ్దూర్ సభ నాయకుడు శ్రీ జార్జి ఫెర్నాండెస్ అన్నారు. బహుశా వేతనాలను కరువు భత్యాన్ని ప్రభుత్వం స్తంభింపచేసేలా చేయవచ్చునని ఆయన అన్నారు.

అనేక ప్రభుత్వ రంగ సంస్థలలో కొత్త వేతనాల ఒప్పందాలపై ఒప్పందాలకు సంప్రదింపులు జరుగనున్నాయని ఈ ఆర్డినెన్సువల్ల వాటిని తాత్సారం చేస్తాయేమోనన్న భయాన్ని ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు. అన్నిటికన్నా ముఖ్యంగా భారత ప్రజలు నిర్మించుకున్న ప్రజాస్వామ్య వ్యవస్థను సమూలంగా నాశనం చేసేందుకై ఈ ఆర్డినెన్సు ఉద్దేశించబడిందని అన్నారు.

కేలకీలు లాకౌట్లను నిషేధించేందుకు ఈ ఆర్డినెన్సులో అధికారం ఎక్కడవుందో చూపమని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

ఆర్. వి. రాఘవన్ మృతి

హైదరాబాదు ఆగస్టు 2:

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ న్యూస్ ఎడిటర్ శ్రీ ఆర్. వి. రాఘవన్ (43) ఆదివారం నాడు ఇక్కడ మరణించారు.

ఆయనకు భార్య కూతురు కుమారుడు ఉన్నారు. శ్రీ రాఘవన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మూడు రోజుల క్రితం ఆయనకు ఆపరేషన్ జరిగింది.

శ్రీ రాఘవన్ మృతి పట్ల ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య సంతాపం ప్రకటించారు.

సమ్మె చేయరాదని విద్యుత్ఉద్యోగులకు అల్టిమేటం నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 2:

రాష్ట్ర విద్యుత్ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో త్వరలో చర్చలు జరుపనున్న దృష్ట్యా సమ్మె చేయరాదని విద్యుత్ఉద్యోగులకు అల్టిమేటం సంసం నిర్ణయించింది. కాని అవసరమైతే తమ కోర్కెలను సామరస్యంతో పరిష్కరించుకోవాలని తీర్మానించింది.

కొన్నియూనియన్లు తలపెట్టిన సమ్మెను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని, వారి న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని విద్యుత్ఉద్యోగులకు యాజమాన్యాన్ని ఈ సంసం కోరింది.

గవర్నరు ఆరోగ్యం సంతృప్తికరమని డాక్టర్ వివరణ

హైదరాబాదు, ఆగస్టు 2

ఇక్కడ సరోజినీదేవి కంటి ఆస్పత్రిలో కంటి ఆపరేషన్ చేయించుకున్న రాష్ట్ర గవర్నరు శ్రీ కె. సి. అబ్రహాం ఆరోగ్య పరిస్థితి సంతృప్తికరంగా ఉందని ఆయనను పరీక్ష చేసిన డాక్టర్ల బృందం తెలియజేసింది.

లండన్, ఆగస్టు 2

ఇరాన్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ రజాయీ తమ మంత్రివర్గ సహచరులను ఎంపిక చేసుకునేందుకు వీలుగా ప్రస్తుత ఇరాన్ మంత్రివర్గం నేడు రాజీనామా చేసిందని, టెహరాన్ రేడియో వెల్లడించింది.

ఎనిమిదేళ్ళకే వ్యభిచారం

అట్లాంటా, ఆగస్టు 2:

మాంట్రియల్ నగరం వ్యభిచారానికి స్వర్గధామంగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం ఈ నగరంలో 5 వేలమంది వైశ్యర్ బాలికలు వ్యభిచార వృత్తిలో వున్నారు. వీరిలో కొందరు ఎనిమిది తొమ్మిదేళ్లవారు కూడా వున్నారు.

క్వెబెక్ న్యాయశాఖ వ్యభిచారం గురించి ఈమధ్య దర్యాప్తు చేసినవివరాలు సేకరించింది.

దాదాపు వెయ్యిమంది యువతులు పూర్తిగా దీనినే వృత్తిగా చేసుకుని వున్నారని, వీరిలో కొందరు వారానికి 1000 డాలర్లు సంపాదించేవారు కూడా వున్నారని న్యాయశాఖ తెలిపింది. అయితే ఇది మరి ఎక్కువ అందందులూ, కిటుకులూ తెలిసినవారి సంగతి. సాధారణమైన వాళ్ళ ఆదాయం వారానికి 500—600 డాలర్ల మధ్య వుంటుందట.

ఇలా వ్యభిచారంలో దిగడానికి కారణాలు బోలెడు. కొందరికి మత్తు పదార్థాల వ్యసనం అవుతుంది ఫ్రైలానో, ఆ కోరికలు తీరాలంటే డబ్బు కావాలి. అందుకు వ్యభిచారంలోకి దిగుతారు.

ఇక్కడ ఈ వ్యభిచార వృత్తి కేవలం స్త్రీలకే పరిమితం కాదు. పురుషులూ ఉన్నారు ఇందులో. మగితోడుగా అవసరమైన మగవాళ్ళు వుంటారు కొందరు. మగ వ్యభిచారులు డబ్బు తీసుకుని వారి అవసరాలు తీరుస్తూ వుంటారు.

మాంట్రియల్‌లో 18 ఏళ్లలోపు పిల్లలని లైంగికవాంఛ తీర్చుకోవడం కోసం 25 వేల సంస్థాలలో వాడుకోవడంజరిగినట్లు రిపోర్టులువచ్చాయి.

వ్యభిచారాన్ని పూర్తిగా వృత్తిగా చేసుకోక వేరే వృత్తిచేస్తూ అదనపు సంపాదన కోసం తీరిక వేళల్లో వ్యభిచారం చేసే బాపతు ఎంతోటుంది. వారు చిల్లర ఖర్చులకిక్కర్చిపడుతూ వుంటారు. వీరిలో కొందరికి తాము చేస్తున్నది వ్యభిచారం అని కూడ తెలియదుట.

వ్యభిచారం చేస్తున్న బాలబాలికల సంఖ్య నానాటికీ ఎక్కువవుతోంది.

వీరిలో చాలా మంది వ్యభిచారాన్ని ఒక విస్మరంగానో లేదా వ్యక్తిగత విస్మరానికి తోడలసిన డబ్బును సమకూర్చే ఉత్తమ మార్గంగానో భావిస్తున్నారట.

పోలీస్ స్టేషన్‌నుండి దొంగిలించిన ఆయుధాలకోసం సైన్యం గాలింపు

కొలంబో, ఆగస్టు 2:

గత మంగళవారం నాడు జాఫ్నా సమీపంలోని అన్నకోట్టై పోలీసుస్టేషను నుండి దొంగిలింపబడిన ఆయుధాలు, మందుగుండు సామగ్రి కోసం సైన్యం, పోలీసులు తమిళ భాష మాట్లాడేవారు అధికంగా నివసిస్తున్న జాఫ్నాలో గాలిస్తున్నారు.

జాఫ్నా జిల్లాలో అన కోట్టై పోలీసు స్టేషను సహా ఆరు పోలీసుస్టేషన్లలో సైన్యాన్ని కాపలా ఉంచినట్టు అధికారులు తెల్పారు.

సైన్యం, పోలీసులు ఈ ప్రాంతంలో భద్రతా చర్యలను ఎటమ్టం చేసి గస్తీ తిరగడం ప్రారంభించారు.

ఇదిలా ఉండగా అన్నకోట్టై పోలీసు స్టేషను నుండి దొంగిలించబడిన ఆయుధాల ఆచూకీని తెల్పేవారికి రు. 20 వేలు బహుమతి ఇస్తామని పోలీసులు ప్రకటించారు.

అత్యవసర రక్షణ చట్టంగా శ్రీ లంక రక్షణ మంత్రిత్వశాఖ శ్రీ లంకలో, ముఖ్యంగా ఉత్తర ప్రాంతంలో ఎవరి మరించైనా సరే అరెస్టు చేసే అధికారాన్ని పోలీసులకు ఇవ్వవచ్చును. ఈ ప్రాంతంలో వెర్పాటు వాదులకు చెందిన ఒక సంస్థ సభ్యుల కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.

దీనివల్ల దర్యాప్తు తేలిక అవుతుందని, అనుమానం ఉన్న వ్యక్తుల సంచారంపై ఆంక్షలు విధించవచ్చునని పోలీసు వర్గాలు తెల్పాయి.

పట్టాలు తప్పిన గూడ్స్ వాగనులు

మెక్సానా ఆగస్టు 2:

పశ్చిమ రైల్వే అజ్మీర్—బేవార్ మీటర్ గేజిలో మకర్‌ఢా స్టేషను సమీపాన నిన్న రాత్రి ఒక గూడ్సు బండిలోని రెండు వాగన్లు పట్టాలు తప్పడంతో ఢిల్లీ అహ్మదాబాదుల మధ్య రైళ్ళ సరాసరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

రైలుమార్గం బాగా పాడైందని అయితే ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదని ఇక్కడ రైల్వేవర్గాలు తెల్పాయి. అహ్మదాబాదుకు వెళ్లే ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌ను నేడు రద్దు చేశారు.

మేధావి వర్గపు కామెర్ల కళ్ళు: శివశంకర్ నిశిత విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 2:

ప్రభుత్వం తీసుకుంటున్న అభ్యుదయకరమైన చర్యలను దేశంలోని మేధావి వర్గం కామెర్ల కళ్ళతో చూస్తుందని న్యాయశాఖ మంత్రి శ్రీ పి. శివశంకర్ అన్నారు. పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు నడిపే వార్తాపత్రికలు వీరిని తప్పుత్రోవ పట్టిస్తున్నాయని ఆయన అన్నారు.

ఈ వ్యాపార సంస్థలు తమకు గల డబ్బుని దానితో వచ్చిన శక్తిని కాస్త చదువుకున్న సామాన్య జనంలో తమ స్వంత భావాలను, సిద్ధాంతాలను ప్రచారం చేయడానికి ఉపయోగించుకుంటున్నాయని శ్రీ శివశంకర్ చెప్పారు.

ఏ. ఐ. సి. సి. న్యాయ విభాగం సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ నిష్కారణంగా మేధావి వర్గం మెడదు ఐరాణ పట్టి పోతోందని, దీనిని తొలగించవలసిన బాధ్యత న్యాయవిభాగం సభ్యులపై వున్నదని ఆయన అన్నారు.

స్వార్థశక్తులకు ప్రాతినిధ్యం వహించే పెద్దవ్యాపార సంస్థలకు సమసమాజ స్థాపనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నచ్చడం లేదని, అందుకే వ్యక్తికల ద్వారా ప్రభుత్వంలోనలు మంచి పని ఒకటి కూడా చేయలేదనే ప్రచారం సాగిస్తున్నారనిఆయన అన్నారు.

సామాజికమైన ఆర్థిక సంబంధమైన నేరాలు చేసే వారికి ముఖ్యంగా పెద్ద పెద్ద వారికి పడుతున్న శిక్షల గురించి బాగా ప్రచారం జరగాలని అలా జరిగితేనే ఇతరులకు తప్పులు చేయరాదనే భయం, కలుగుతుందని ఆయన అన్నారు.

పరకట్టు నిషేధ చట్టానికి సవరణలు చేయాలనే కోరిక గురించి ప్రస్తావిస్తూ ఈ సవరణలను పార్లమెంటు జాయింట్ సెలెక్ట్ కమిటీ ప్రస్తుతం పరిశీలిస్తున్నదని, చట్టం చేసే లోపున వీటిని న్యాయవిభాగం ముందుంచడం జరుగుతుందని ఆయన చెప్పారు.

అయితే ప్రజలలో చైతన్యాన్ని కలిగించడం ద్వారా మాత్రమె ఇటువంటి నేరాలను పరిష్కరించడం సాధ్యమని ఆయన అన్నారు.

కమ్యూనిస్టేతర మంత్రి శ్రీ సి. ఎం స్టీఫెన్ మాట్లాడుతూ ప్రభుత్వాన్యాయం, ఏభాగంలో సంఘర్షణకి దిగదలచుకోలేదన్నారు. న్యాయవిభాగం తన పరిధిలో తాను వున్నంత కాలం కార్యనిర్వహణ విభాగంలో ఏవిధమైన ఘర్షణా రాదని, ఆయన చెప్పారు.

ప్రధాని కెన్యా పర్యటన: భారత్—ఆఫ్రికా సహకారంలో నూతన అధ్యాయానికి నాంది

న్యూఢిల్లీ, ఆగస్టు 2:

శ్రీమతి ఇందిరాగాంధి ఈనెలలో నైరోబీలో జరిగిన ఆఫ్రికా సదస్సులో పాల్గొనడంతో భారత్—ఆఫ్రికా సహకారంలో కొత్త అధ్యాయం ప్రారంభమైనట్టే అవకాశం కలదని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు. ఆఫ్రికా ఖండం ఎంతో రాజకీయ ప్రాధాన్యం ఉన్నదనుకుంటున్నారు.

గత దశాబ్దంలోనే మొదటి సంవత్సరం అంటే— కెన్యా సంబంధాలకు ఎక్కువ ప్రాధాన్యం వహిస్తుంది. ఎనిమిదేళ్ళ క్రితమైతే బ్రిటిష్ కాలనీగా ఉన్న కెన్యా స్వాతంత్ర్యం సంపాదించుకుంది. అప్పటి నుంచే ఈ రెండు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు బాగా వృద్ధి అయినాయి. అయితే రెండు దేశాల అధికారులకుల మధ్య [illegible] సంబంధాలు అంతగా వెలకొనలేదు. గత ఫిబ్రవరిలో కెన్యా అధ్యక్షుడు డానియల్— భారత్ సందర్శించి వెళ్లారు. దీనితో ఈ లోపం కొంతవరకు తీరింది. ఇటీవలి భారత రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి జూన్‌లో కెన్యాను సందర్శించి వచ

పేరు తెచ్చిన తికమక

బొంబాయి ఆగస్టు 2: శ్రీమతి చందనబెన్ మోహన్ భాయ్ పటేల్ హైదరాబాదులో కళాశాలలో చేరడానికి అవసరమైన పరీక్షలో 91.3 శాతం మార్కులు తెచ్చుకున్న నీలిమా మాడన్ జోషిని కళాశాల అధికారులు ఇంటర్వ్యూకు పిలిచారు.

కాని ఇంటర్వ్యూకు వచ్చినది కళాశాలలో ప్రవేశం సంపాదించినది. నివేదిత హిరాలాల్ జోషి అని ఇక్కడ హైకోర్టుకు విన్నవించబడింది.

మైనస్ చేయడంలో పొరపాటు వల్ల ఇంటర్వ్యూ చేయబడే వారి జాబితాలో ఎన్. ఎం. జోషి కి బదులు ఎన్. హెచ్. జోషి అని వ్రాయబడిందని కళాశాల అధికారులు బొంబాయి హైకోర్టన్యాయమూర్తి శ్రీ కురుదికర్‌కు తెలియజేశారు.

జూన్ 26 వ తేదీ ఇంటర్వ్యూ జరిగింది. ఎన్. ఎం. జోషి పేరుగల మూడుసార్లు పిలిచారు. ఎన్. ఎం. జోషి బదులు ఎన్. హెచ్. జోషి వచ్చింది.

నీకు మార్కులు ఇంత బాగా వచ్చాయికదా ఎం. బి. బి. ఎస్. లోనే సీటు దొరుకుతుంది. ఎల్. సి. ఇ, హెచ్. కోర్సుకు ఎందుకు చదవాలనుకుంటున్నావని కళాశాల అధికారులు ఆమెను ప్రశ్నించారు. తాను నీలిమనే ఇంటర్వ్యూ చేస్తున్నామని వారు అనుకున్నారు.

తనకు 91.3 శాతం రాలేదని 67.6 శాతం మాత్రమే వచ్చిందని నివేదిత చెప్పకుండా వూరుకున్నది. నివేదితకు సెంక్టుచేసి సీటుఇచ్చారు. కాని తర్వాత ఆమెపై ఫిర్యాదు రావడంలో కళాశాల అధికారులుదర్యాప్తు జరిపి తమను మోసగించినట్టు తెలుసుకున్నారు. జూలై 6 వ తేదీన ఆమెకు కళాశాలలో సీటు రద్దు చేస్తూ వారు ఒక లేఖవ్రాశారు

కళాశాల తీసుకున్న ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరుతూ నివేదిత హైకోర్టులో రిట్ వేసుకున్నది. హైకోర్టు ఆ రిట్‌ను కొట్టివేసింది.

నీలిమకు ఎం. బి. బి. ఎస్. లో సీటు వచ్చినందున ఆమె అసలు ఇంటర్వ్యూకు రాలేదని కళాశాల అధికారులు హైకోర్టుకు తెలియజేశారు.

రాయలసీమ పాల ఉత్పత్తిదారులకు 10 పైసల సబ్సిడీ కొనసాగింపుకై వినతి

కడప, ఆగస్ట్ 2 :

రాయలసీమలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితి దృష్ట్యా ఇప్పటివరకు పాల ఉత్పత్తిదారులకు పశుగ్రాసానికయ్యే ఖర్చుకుగాను లీటరు పాలకు 10 పైసలు సబ్సిడీని ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ ఇస్తున్నదని, కాని దీనిని సంస్థ ఉపసంహరించుకున్నదని రాయలసీమ పాల ఉత్పత్తిదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. సుబ్బరాయ రెడ్డి తెలిపారు.

సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నందువల్ల గ్రామీణ ప్రాంతాలలోని రైతులు ఆర్థికంగా ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, రాయలసీమ జిల్లాలలో ఇంకా బర్నర్డ్ పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. ఈ ప్రాంతాలలో సరిగా వానలు పడలేదని ఆయన పేర్కొన్నారు.

ఈ నిర్ణయం చేసినందుకు ఆంధ్ర ప్రభుత్వాన్ని, పాడిపరిశ్రమాభివృద్ధి సంస్థను ఆయన విమర్శించారు. పశుగ్రాసానికయ్యే ఖర్చుకుగాను 10 పైసలు సబ్సిడీ ఇవ్వడాన్ని కొనసాగించాలనిఆయన రాష్ట్ర ప్రభుత్వానికి, సంస్థకు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం 107 మంది రంగంలోఉన్నారు

కాంగ్రెసు (ఐ, జనతా, బి.జె.పి., సి.పి.ఐ., సి.పి.ఎం. పార్టీలవారుతమ అభ్యర్థులను నిలబెట్టారు.

జమ్మూ వరదల్లో ముగ్గురి మృతి

జమ్మూ, ఆగస్టు 2 :

జమ్మూలో భారీ వర్షాలకు నదులు, వాగులు పొంగిన ఫలితంగా ముగ్గురు చనిపోయారు.

ప్రమాద స్థాయికి మించి పొంగిన చీనాబ్, తావీ నదులలో నీటిమట్టము యిప్పుడు మామూలు స్థాయికి వచ్చింది.

తరువాత ప్రాంతాలకు వెళ్లిన వరద బాధితులు తిరిగి తమఇళ్ళకు వెళ్లుతున్నారు. అయితే వారిఇళ్ళు కిన్ని పడిపోయాయి. మరికి న్ని వరదలకు దెబ్బతిన్నాయి.

—— :o : ——

సిద్ధిపేటలో 20 వార్డులకు 107 మంది పోటీ

సిద్ధిపేట, ఆగస్టు 2 :

పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డులకు 200 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారు. అంటే వీరిలో 93 మంది అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు.

లిబియన్ మిషన్ ఆక్రమించినవిద్యార్థుల అరెస్టు

న్యూయార్క్, ఆగస్టు 2:

బల్గేరియాసమితి లిబియా ప్రతినిధివర్గం కార్యాలయాన్నిఆక్రమించుకున్నపదమంది విద్యార్థులను తరిమివేయడానికి పోలీసులు కార్యాలయంలో ప్రవేశించారు. ఆ విద్యార్థులు లిబియా నాయకుడు గడ్డాఫీ వ్యతిరేకులని తెలుస్తోంది.

కాగితం సంచులు ముఖాలకు తగిలించుకున్న ఆ విద్యార్థులను పట్టుకుని రెండు వాన్‌లో తీసుకుపోయారు. ఆ విద్యార్థులు నిరాయుధులని పోలీసులను వారు ఎదిరించలేదని పోలీసు ప్రధానాధికారి పాట్రిక్ కుర్టీ చెప్పారు. వారందరిమీద అక్రమ ప్రవేశం మోపబడగల ఉన్నారు.

ఇండియన్ ఏర్‌లైన్స్ విమాన ఛార్జీల పెంపు

కలకత్తా, ఆగస్టు 2:

ఇండియన్ ఏర్‌లైన్స్ విమాన ఛార్జీలు ఆగస్టు 1 నుండి 5 శాతం పెంచినట్లు ఐ. ఎ. ఎ ప్రతినిధి చెప్పారు.

'నా జీవితమే నాకు అర్థంకాదు': మంగమ్మవ్య

అనంతపురం, ఆగస్టు 1: "నేను ఏ భక్తులను నా పర్దరూపమని చెప్పాను. భక్తుల కోరికపై ఆయా గ్రామాలకు పోతాను. నా ధ్యానదశలో ఎలా చేయబడుతుందో అదిఫలం జరుగుతుంది. నా జీవితమే నాకు అర్థంకాదు. వివరాలు తెలియవు. అయితే పుష్కరవారం, మంగళవారం మాత్రం కొన్ని సందేశాలు ఇస్తుంటాను" అని దివంగత జేడుతగా ప్రసిద్ధిచెందిన మంగమ్మగారి ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో చెప్పారు.

"భవిష్యత్‌లో ఏమి జరుగుతుందో మాయఁగా చెప్పలేను. సభ్యులైన పుట్టపర్తి భక్తుల కిచ్చే సందేశాలలో కొన్ని వివరాలు మాత్రమే చెప్పగలను. ఈ పూరినుండి ఏ పూరికి పోతానో తెలియదు. ఎప్పుడు పోతానో నాకు తెలియదు" అనిఆమె చెప్పారు.

వయస్సు ఎంత అని ప్రశ్నించగా నా స్థూల దేహానికు 22 నిండ్లు నున్నాయని ఆమె సమాధానమిచ్చారు.

కర్నూలుజిల్లా ఆలూరు గ్రామ సమీపంలోని మంగమ్మవ్వల క్షేత్రంలో ఆమె భక్తుడు ఒకరు హత్య చేయబడ్డ విషయం పాటకులకు విదితమే.

హత్యకేసును గురించి ప్రశ్నించగా ఈ కేసులో విచారణ జరుగుతున్నదని చెప్పారు. నాకు ఎలాంటి సంబంధం లేదుఅనిఆమె సమాధానమిచ్చారు.

"కాకి రెక్కలాగానైనా దగుతుంది. కందిగింజలు రాలినట్లు వర్షం పడుతుంది. ఏడు ఎద్దుల భువిలో ఏడుదిగి పెంకాయపిప్పలో సంసు గోకుతున్నాడు. బంగారు సంకటి బంగారం అవుతున్నది. పొవచ్చికళ్లి తిటాలు. రేబుంతా కనరు అవుతుంది. నడిరోడ్డులో న్యాయం ఏడుస్తుంది. అన్యాయమే నవ్వుతుంది. మంద్ర కంకికి చారడు ముత్యాలు. పత్తిచెట్టుకింద పార్వతీ కూర్చుని పత్తి పేనుతోంది. వ్యాపారం తాటికాయ భిక్కు. ప్రపంచంలో అమ్మ అయుధం పట్టింది. అకలి తీర్చుకుంటుంది అవ్వ ఏమీ చెప్పదని యోచన చేయకర్దుండ. ఎవరు ఏపార్ వారు పడితే అదృష్టము కొద్ది నర్ది" అనిఆమె తమ స్వానుదేశత సందేశాన్ని వినిపించారు.

దూరదర్శన్‌లో యూత్ కాంగ్రెస్ (ఐ) నాయకుని ప్రసంగం: బి. జె. పి. విమర్శ

హైదరాబాదు ఆగస్టు 2:

నగర దూరదర్శన్ విభాగం అధికారులు ప్రజల ప్రసార సాధనాలను యూత్ కాంగ్రెస్ (ఐ) సొంతలబ్రాగా పరిగణిస్తూ తన్నారని రాజకీయ ఉద్దేశాల ప్రచారం కొరకు ఎంచుకు యోగిస్తున్నారో దూరదర్శన్ డైరెక్టర్ ప్రజలకు జవాబు ఇచ్చుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయ డిమాండ్ చేశారు.

మత కలహాలు జరిగిన పిండాలలో పర్యటించిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు లక్ష్మీ భారతీయ యూత్ కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి సత్యార్థి ముందు నిర్వహించిన కార్యక్రమానికి బదులుగా దూరదర్శన్‌లో ప్రసారం చేశారని యూత్ కాంగ్రెస్ (ఐ) ప్రతిష్టను ప్రజలలో పెంచేందుకే ఈదిగా చేశారని ఒక ప్రకటనలో శ్రీదత్తాత్రేయ ఆరోపించారు.

భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయి ఎంతో మంచి జరిగిన నాయకులు వస్తు వార్తల (సమాచారం) నుండి తొలగించి కలహాలు జరిగిన ప్రాంతాలను సందర్శించి శాంతిప్రబోధనలను కలిపేటట్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారని రాష్ట్రంలోని అన్ని పార్టీలు కూడా మత సామరస్యాన్ని కాపాడుతని ప్రజలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినట్లుగా దూరదర్శన్ వారు నీటికి ప్రాముఖ్యం ఇచ్చి ప్రసారం చేయునందుకు డైరెక్టరు పదవిలోనే నిలుపుకోవాలని శ్రీ దత్తాత్రేయ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా న్యాయ విచారణ జరిపించాలని బి. జె. పి. డిమాండ్ చేస్తుందని శ్రీ దత్తాత్రేయ తెలియజేశారు.

(హి. స.)

పాతికవేలమంది యు. పి. హరిజనులు మతం మార్చిడి?

కాన్పూర్, ఆగస్టు 2 :

ఆగస్టు 15 వ తేదీన ఇక్కడ పాతిక వేలమంది హరిజనులు, ఇతర దళిత వర్గాల వారు ఇస్లాం, తదితర మతాలను పుచ్చుకోవాలనుకుంటున్నారని భారతీయ దళిత పాంథర్ ఉత్తరప్రదేశ్ విభాగం కన్వీనరు శ్రీ వాడ్ బోడే తెలియజేశారు.

వీరిలో సుమారు 70 శాతం మంది ఇస్లామ్‌మతం పుచ్చుకుంటారని, మిగతావారు క్రైస్తవమతం పుచ్చుకోవడమా లేకపోతే మతం స్వీకరించడమా అనేది ఇంకా తేల్చుకోలేదని ఆయన చెప్పారు.

వారు మతం ఎందుకు మార్చుకోవాలనుకుంటున్నారని ప్రశ్నించగా హరిజనులు, దళిత వర్గాలపై అగ్రకులాలకు చెందిన హింసాపూరిత అత్యాచారాలు సాగిస్తున్నందువల్ల వారికి మతం మార్చుకోవడం విముక్తి వేరే మార్గం లేదని శ్రీ బోడే తెల్పారు. ఇతర మతాలలో తక్కువ కులం, ఎక్కువ కులం అంటూ లేదని ఆయన అన్నారు.

పాకిస్తానీలను హత్య చేసిన భారతీయుల విచారణ

ఏథెన్స్, ఆగస్టు 2:

ఇద్దరు పాకిస్తానీలను హత్య చేసిన నేరానికి ముగ్గురు భారతీయుల విచారణ జరుగుతున్నది. వ్యక్తులు కరాచీకిచెందిన యూనస్ మహమ్మదీ (30) అతని సోదరుడు లతీఫ్ మహమ్మద్ (34) ఇద్దరూ ఇక్కడకు 25 కి. మీ. దూరంలో పునా ఎకక్షేత్రంలో పని చేసేవారు. వారి గొంతుకలు కోసివేయబడిన స్థితిలో రెండు శవాలు కనుపించాయి.

పోలీసులు సర్తంజర్‌సింగ్ (24) రాంబావాజిత్ (24) సింగ్‌జేత్ (23) లను అరెస్టు చేశారు. రాజకీయ మరియు వ్యక్తిగత కారణాల మూలంగా హత్య చేశామని నిందితులు అంగీకరించారు. మొదటివ్యక్తి కూడా అదేపని చేసేవారు. సింగ్‌జేత్ ఒకనావికుడు. ఆర్బ్సింలో అనేవారో భారతీయులకోసం పోలీసులు గాలిస్తున్నారు.

ప్రస్తుత మేజిస్ట్రేటు దర్యాప్తు జరుగుతున్నది. తరువాత క్రిమినల్ కోర్టులో విచారణ జరుగుతుంది.

భార్యా భర్తలపోటీ

సిద్దిపేట, ఆగస్టు 1:

శ్రీ నాయకంబాల రాజు 13 వ వార్డు నుండి పోటీ చేస్తుండగా, ఆయన భార్య 16 వ వార్డు (మహిళాస్థానం)ను డి పోటీ చేస్తున్నారు. 14వ వార్డునుండి శ్రీ గుండ్ల గౌరయ్య (సి.పి.ఎం.) రంగంలో వుండగా ఆయన భార్య శ్రీమతి గుండ్ల నాగమ్మ 10వ వార్డు (మహిళాస్థానం) నుండి నిలబడ్డారు.

సప్తపది—
మానవతా సమ్మేళన
మహాకావ్యంలా వుంది.
ఉపనిషత్ సారంలా
మాధాచారుల
మకర్షుత్వపు నిశీధిలో
మరో వెలుగు రేఖలా వుంది
పండిత పామరులందరికీ
అందుబాటులో వుండే
మామూలు సినిమాను
బాడియంగా వుపయోగించుకొని
ఒక మహా పవిత్ర తత్వ చెప్పలేని
మరొక అద్భుత తాత్వికతను
చెప్పగలిగారు దర్శకులు
శ్రీ విశ్వనాథ్
చంద్రమోహన్
కె.విశ్వనాథ్
జ్యోతి ఆర్ట్ క్రియేషన్స్
సప్తపది
నిర్మాత తిమవరపు బుద్ధిరెడ్డి
దర్శకత్వం: కె.విశ్వనాథ్
లక్ష్మీ పిక్చర్స్



పేజెడ్ : అరంకారి 2 పేజీలు, రచయిత : అన్నపూర్ణ